batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

11 నవంబర్ 2026
బుధవారం

తాజా వార్తల సద్దిమూట



డా.షఫీ షేక్

2 లో

ఆధార్, యూ-డైస్ ప్లస్ సమస్యలతో

విద్యార్థులకు ఇబ్బందులు

చిన్నపాటి తప్పుల సవరణకు కూడా విద్యార్థులు, తల్లిదండ్రుల అవస్థలు

ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి..

ఉస్మానియాకు ప్రకటించిన రూ. 1000 కోట్లు ఎక్కడ?

వీసీ ఉద్యోగులను పట్టించుకోకుండా ప్రభుత్వానికి గులాం గిరి చేస్తున్నడు..

ఉస్మానియా నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలపై గవర్నర్ స్పందించాలి

ఓయూ నాన్ టీచింగ్ ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలిపిన టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత



2 లో

ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ స్టాఫ్ శ్రమను, రక్తాన్ని దోచుకుంటున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఆదుకుంటామని, వర్సిటీకి వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జాడలేకుండా పోయాడని ధ్వజమెత్తారు. తమ సమస్యలు పరిష్కరించా లంటూ ఉస్మానియా నాన్ టీచింగ్ స్టాఫ్ వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ భవనం వద్ద చేపట్టిన ఆందోళనకు కవిత మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 35 ఏళ్లుగా ఉస్మానియాలో నాన్ టీచింగ్ స్టాఫ్ కు అన్యాయం జరుగుతోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితే తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఉండటం క్షమించరని నేరమన్నారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల్లో ఉద్యోగులు, ప్రొఫెసర్లు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నట్లుగానే ఉద్యోగి ఏడ్చిన యూనివర్సిటీ బాగుండదన్నారు.

– హైదరాబాద్, బతుకమ్మ

జీసెస్ పరీక్ష క్షమించదు

నాన్ టీచింగ్ ఉద్యోగులంతా సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వారికి అండగా ఉండాల్సిన వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారని కవిత మండిపడ్డారు. టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండగా వారిని కాదని కొత్త వాళ్లను నియమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ముందు ఉద్యోగులపై ప్రేమ చూపించా లని కోరారు. ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే వారిని వీసీ ఇబ్బందులు పెడుతున్నాడని మండిపడ్డారు.

ఫిర్యాదులున్నా ... విచారణకు దిక్కులేదు..!

- సొసైటీ చైర్మన్ పదవులు పాత వారికి అప్పగించేందుకే యత్నాలు
- విచారణ చేసినా చర్యలు శూన్యం

2 లో

నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు సహకార సంఘాలలో రాష్ట్రంలోనే మొదటి స్థానాలు దక్కించుకున్న చరిత్ర ఉంది. ఒక తాళ్ళరాంపూర్, ఎత్తొండ, కోటగిరి, రుద్రూర్, మాక్లూర్, పాల్ధా, నిజామాబాద్, ఐలాపూర్ సొసైటీలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. కానీ గతంలో సొసైటీల చైర్మన్ ల పదవులు వెలగబెట్టిన వారు సొసైటీలను రుణాలను ఇచ్చి ఆస్తులను కరిగించేశారు.



– నిజామాబాద్, బతుకమ్మ

జడ్పీ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు..!

- పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు....
- అటెండర్ల పై మద్యం ప్రియుల దాడి...





2 లో

రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్న త పాఠశాల అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా మారాయి. పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు, గంజాయి సేవిస్తు న్నట్లు పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొందరు వ్యక్తులు పాఠశాల ఆవరణలో మద్యం సేవిస్తూ, మద్యం సీసాలు పగులగొట్టి గందరగోళం సృష్టిస్తు న్నారు.

– రుద్రూర్,బతుకమ్మ

ఫిర్యాదులున్నా ... విచారణకు దిక్కులేదు..!

రైసుమిల్లులు, పెట్రోల్ బంక్ లు, గోదాములతో ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్న పీఏసీఎస్ లు ప్రస్తుతం కళ తప్పాయి. కానీ సొసైటీ చైర్మన్లుగా చేసి వాటిని గుల్ల చేసిన వారే తిరిగి చైర్మన్లుగా ఎంపికయ్యేం దుకు చక్రం తిప్పుతున్నా రు. నిజామాబాద్ జిల్లాలో ఒక సొసైటీ వైస్ చైర్మన్ తమ పీఏసీఎస్ లో జరిగిన అవినీతిపై ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేయడంపై దానిపై జరిగిన విచారణ అటకెక్కడం అంతా రాజకీయ ఒత్తిళ్ళేనని చర్చ జరుగుతుంది.

ఇంతకు ఆ సొసైటీ ఏమిటి? దాని కథకమిషేమింటో చూద్దాం.


తిలపాపం తల పిడికెడు అన్నట్లు ఉంది రైస్ మిల్లుల యజమానులు, సొసైటీ చైర్మన్ లది. ఒకవైపు సిఏంఆర్ ఎగవేతపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా సిఐడి విచారణ చేయించడంతో వందల కోట్ల రూపాయల అవినీతి సొమ్ము బయట పడుతుంది. ఇక ఈ అక్రమాలకు కేంద్రంగా మారిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ల్లో సైతం అవినీతి అక్రమాలకు అంటూ లేకుండా పోతుంది. వీటిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడు లేకుండా పోయింది. ఇందుకు ఉదాహరణ నిజామాబాద్ జిల్లా సందిపేట మండలంలోని అయిలాపూర్ సొసైటీ సంగతి చెప్పవచ్చు. ఈ సొసైటీలో అవినీతి అక్రమాలపై ఏకంగా సొసైటీ వైస్ చైర్మన్ ఏకంగా శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం గమనార్హం. దీంతో కమిషనర్ విచారణ చేయాలని జిల్లా కో ఆపరేటివ్ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఇక్కడ విచారణ పూర్తి చేసిన నివేదికను తొక్కి పెట్టారు. విచారణ చేసిన అధికారి సెలవుపై వెళ్లడం వ్యవహారంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే నివేదికను ఎప్పుడూ బయట పెడతారనేది వారికే తెలియాలి.

అసలు ఏం జరిగింది.

నందిపేట మండలం ఐలాపూర్ సొసైటీలో ఆర్థిక అవకతవకలు, ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, ఎరువుల విక్రయాల్లో లెక్కల వ్యత్యాసాలు, సొసైటీ నిధుల దురి్వనియోగంపై స్వతంత్ర థర్డ్ పార్టీతో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గత కొన్నేళ్లుగా సొసైటీ కార్యకలాపాలు, ధాన్యం కొనుగోళ్లు, హమాలీ చార్జీలు,ఎరువుల విక్రయాలు,సొసైటీ ఖర్చులు , లెక్కల నిర్వహణకు సంబందించి తీవ్రమైన ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయనే రైతుల నుంచి ఆరోపణలపై విచారణ చేయాలి. ప్రస్తుతం సొసైటీ చైర్మన్ కొనసాగిన మీసాల సుదర్శన్ ఆధ్వర్యంలో సొసైటీ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత లోపించిందని, సొసైటీ రికార్డులు, ఖాతాల నిర్వహణపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి.

ధాన్యం కొనుగోళ్లపై విచారణ


నందిపేట, వెల్మల్, ఐలాపూర్, కంఠం, ఆంధ్రనగర్, రైతు ఫారం, జోజిపేట తదితర గ్రామాల నుంచి ప్రతి పంట సీజన్లో సుమారు 4.40 లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఉంది. ధాన్యం కొనుగోలు పరిమాణం, రైతులకు చెల్లింపులు, హమాలీ చార్జీలు, రవాణా ఖర్చులు, సొసైటీ ఖాతాల్లో నమోదు చేసిన వివరాలను గ్రామాల వారీగా, సీజన్ల వారీగా తనిఖీ చేయాలి. హమాలీలకు చెల్లించిన మొత్తానికి, రైతుల నుంచి వసూలు చేసిన మొత్తానికి మధ్య వ్యత్యాసం ఉన్నాయి. ప్రతి బస్తాకు వాస్తవంగా ఎంత చెల్లించారు. రైతుల నుంచి ఎంత వసూలు చేశారు. ఆ మొత్తాలు సొసైటీ ఖాతాల్లో ఎలా నమోదు చేశారు అనే విషయాలను సంబంధిత రసీదులు, వెంచర్లు, బ్యాంకు లావాదేవీలతో సరిపోల్చి విచారించాలి. ప్రతి బస్తాకు క్వింటాలకు రూ. 5 నుంచి 6 రూపాయల చొప్పున



సొసైటీ చైర్మన్ ఆధారంగా వసూలు చేసుకుని జేబులో వేసుకోవడం వల్ల దాదాపు ఐదేళ్లలో రూ. 70 లక్షలు అవినీతి జరిగింది.

ఖర్చుల పేరుతో చూపిన వ్యయాలు...

గత కొన్ని సంవత్సరాల్లో సొసైటీ నిర్వహణ ఖర్చుల పేరుతో భారీ మొత్తాలు ఖర్చు చేసినట్లు లెక్కల్లో చూపించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఖర్చులకు సంబంధించిన ప్రతి బిల్లు, వెంచర్,రసీదు, చెక్, బ్యాంకు స్టేట్మెంట్ ఇతర ఆధారాలను పరిశీలించి, వాస్తవంగా



ఖర్చు జరిగిందా లేదా నిర్ధారించాలి. ఆడిట్ సిబ్బందిని మేనేజ్ చేసి ఈ అక్రమాలు బయటకు రాకుండా చేశారని రైతులు చెబుతున్నారు.

ఎరువుల కొనుగోలు . . . విక్రయాలపై ఆడిట్...

ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు బిల్లులు, అమ్మకాల రిజిస్టర్లు, రైతుల పేర్లపై జారీ చేసిన బిల్లులు,స్టాక్ బ్యాలెన్స్ నగదు/బ్యాంకు జమలను పరస్పరం సరిపోల్చి ప్రత్యేకంగా పరిశీలించాలి. మధ్య వ్యత్యాసం ఉందా అనే అంశాన్ని కూడా పరిశీలించాలి.

ఆడిట్ ప్రక్రియపై విచారణ...

గత సంవత్సరాల్లో నిర్వహించిన ఆడిట్ నివేదికలు, ఆడిట్ అభ్యంతరాలు, వాటికి సొసైటీ ఇచ్చిన సమాధానాలు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన రికార్డులను పూర్తిగా . ఆడిట్లో ఏవైనా అంశాలు ఉద్దేశపూర్వకంగా విస్మరించబడ్డాయా అనే విషయాన్ని పరిశీలించాలి. ఆడిట్లో ఏవైనా కూడా స్వతంత్రంగా పరిశీలించాలి అని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉస్మానియాకు ప్రకటించిన
రూ.1000 కోట్లు ఎక్కడ?



ఉస్మానియాకు 105 ఏళ్లలో తొలిసారి మాదిగా బిడ్డను వీసీని చేశామని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నా డని..కానీ నిధులు ఇవ్వకపోతే ఆయన మాత్రం ఏం చేస్తాడని ప్రశ్నించారు. నిధులు ఇవ్వకుండా వీసీ ని బలి చేసే ప్రయత్నం చేస్తున్నారా? లేదంటే వీసీయే ప్రభుత్వం కోసం ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నాడా అని నిలదీశారు. అటానమస్ గా ఉండి ఉద్యోగులకు కోసం పోరాటం చేయాల్సిన వీసీ ప్రభుత్వానికి గులాం గిరి చేయటం మంచిది కాదని చెప్పారు. యూనివర్సిటీ కోసం ప్రభుత్వం తో కొట్లాడి బాగు చేసుకున్న వీసీలను చరిత్ర గుర్తుపెట్టుకుంటుందని.. కానీ ప్రభుత్వం కోసం వర్సిటీ ప్రయోజనాలను తాకట్టు పెడితే చరిత్ర క్షమించదని వీసీని హెచ్చరించారు.

ఏడాదిన్నరగా పట్టించుకోవటం లేదు

ఏడాదిన్నరగా నాన్ టీచింగ్ స్టాఫ్ ఆందోళనలు,ధర్నాలు చేస్తుంటే ఎందుకు స్పందించటం లేదని కవిత ప్రశ్నించారు. నాన్ పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చే ప్రయోజనాలు లేకుండా చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాల్లో ప్రదర్శించే తెలివితేటలను ముఖ్యమంత్రి వద్ద ప్రదర్శించి ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు. ఓయాలో 85 శాతం లోకల్ వాళ్లనే నియమించు కోవాల్సి ఉన్నప్పటికీ బీహార్, యూపీ వాళ్లను సెక్యూరిటీ కోసం నియమిస్తున్నారన్నారు. యూనివర్సిటీలో జరిగే అవినీతి బయట పడకుండా ఉండేందుకే బయట వాళ్లను నియమిస్తున్నారా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్య లపై వర్సిటీ ఛాన్సలర్ గా ఉన్న గవర్నర్ ఎందుకు స్పందించటం లేదని ఆమె ప్రశ్నించారు. వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోని నాన్ టీచింగ్ స్టాఫ్ కు మేలు జరిగేలా చూడాలని గవర్నర్ ను కోరారు.

ఓపీఎస్ అమలు చేయాలి

ఉస్మానియాలో ఉద్యోగులకు ఓపీఎస్ స్కీమ్ వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి పచ్చి అబద్దాలు చెప్పారని కవిత అన్నారు. 2001 నుంచి 2004 వరకు ఉన్న వారికి ఈ స్కీమ్ వర్తింపజేయాలన్నారు. 2004 నుంచి ఉన్న వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను వర్తింపజేయాలన్నారు. ఏటా ఉద్యోగులకు ఇవ్వాల్సిన మొత్తాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని, చనిపోయిన టైమ్ స్కేల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల వ్యవస్థ తీసేసి అందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈహెచ్ఎస్ స్కీమ్ ను రెగ్యులర్ ఎంప్లాయిస్ మాదిరిగా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేసే పోరాటానికి తాము అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. అదే విధంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులైనా శ్రీకాంత్ గౌడ్, ఆకాష్ లకు అండగా నిలవాలని ఉద్యోగులను కవిత కోరారు.

ఆధార్, యూ-డైస్ ప్లస్ సమస్యలతో విద్యార్థులకు ఇబ్బందులు

భీమ్ గల్, బతుకమ్మ :విద్యార్థుల ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, యూ-డైస్ ప్లస్ (యుడీఐ ఎస్ఈ +) వివరాల్లో చిన్నపాటి అక్షర దోషాలు, పేర్లలో తేడాలు, పుట్టిన తేదీ సవరణలు వంటి సమస్యల కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ డైరెక్టర్ డా. షఫీ షేక్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సం బంధించిన ముఖ్యమైన పత్రాల్లో చిన్నచిన్న తప్పులను సరిచేసుకోవడానికి తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల సమ యం, తల్లిదండ్రుల డబ్బు వృథా అవుతుందని షఫీ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల వివరాల్లో చిన్నపాటి తేడాలు ఉన్నప్పటికీ వాటిని సరిచేసుకోవడానికి అనేక రోజుల సమయం పడుతోం దని, దీనివల్ల విద్యార్థుల చదు వుకు ఆటంకం కలుగు తోందన్నారు.ముఖ్యంగా పదో తర గతి విద్యార్థుల పరీక్షల సమోదు సమయంలో పేర్లు, పుట్టిన తేదీలు, ఇతర వివరాల్లో తేడాలు ఉంటే విద్యా ర్థులు, తల్లిదం డ్రులు ఆందోళనకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతు న్నాయని అన్నారు.పాఠశాలలకు సవరణ అధికారాలు కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం తగిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా యూ-డైస్ ప్లస్ వివరాల్లో చిన్నపాటి తప్పులను సరిచేసుకునే అవకాశం కల్పించాలని డా. షఫీ షేక్ ప్రభుత్వాన్ని కోరారు.మం డల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికా రులు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రత్యేక సవరణ కేంద్రాలు ఏర్పాటు చేయా లని, విద్యార్థుల ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు, పాఠశాల రికార్డుల్లో ఉన్న వివరాల మధ్య తేడాలను సరిచేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక సవరణ శిబి రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ, సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. చిన్నపాటి అక్షర దోషాల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకూడదు. విద్యార్థుల చదువు, సమయం, తల్లిదండ్రుల శ్రమను కాపాడటం ప్రభుత్వ బాధ్యత.” అని డా. షఫీ షేక్ పేర్కొన్నారు.

జడ్పీ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు

దీంతో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్యం తాగడానికి అడ్డాగా మార్చుకో వడమే కాకుండా, అక్కడ పనిచేసే సిబ్బందిపై భౌతిక దాడికి దిగడం తీవ్ర సంచలనంగా మారింది. పాఠశాలలో శుభ్రం చేస్తుండగా మైదానం అంతా పగిలిన గాజు ముక్కలు పేరుకుపోయి ఉండటాన్ని గమనించారు. విద్యాసంస్థ పరిసరాల్లో ఈ రకమైన అసాంఘిక కార్యకలాపాలు జరగడం పై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పాఠశాల ఆవరణలో మద్యం సేవించడాన్ని ప్రశ్నించినందుకు లేదా అక్కడ గొడవ సృష్టించిన నేపథ్యంలో స్కూల్ అటెండర్‌పై సదరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బాధిత వ్యక్తుల పై కేసు నమోదైనట్లు తెలిసింది.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : దీపావళి సందర్భంగా రుద్రూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు రుద్రూర్ ఇంచార్జ్ ఎస్సై రామ్ తన సిబ్బందితో పేకాట స్థావారం పై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.3,700 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పసుపు రైతుల అభ్యున్నతే లక్ష్యంగా జాతీయ పసుపు బోర్డు కృషి

మామిడిపల్లిలో రైతులకు బాయిలర్ పాలిషర్ యంత్రాల పంపిణీ

పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

ఆర్మూర్, బతుకమ్మ : పసుపు రైతుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు మెరుగైన ధర కల్పించడమే లక్ష్యంగా జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని మామిడిపల్లిలో రైతులకు బాయిలర్, పాలిషర్ యంత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ పసుపు సాగుకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధికి జాతీయ పసుపు బోర్డు కట్టుబడి ఉందన్నారు. ఆధునిక



యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పసుపు ఉడకబెట్టడం, పాలిషింగ్ ప్రక్రియలు మరింత సులభతరం అవుతాయని, తద్వారా ఉత్పత్తి నాణ్యత పెరిగి మార్కెట్‌లో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పసుపు సాగు అభివృద్ధి, నాణ్యమైన ఉత్పత్తుల సాధనకు జాతీయ పసుపు బోర్డు నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాల పనితీరు, వాటి వినియోగంపై అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు సెక్రటరీ భవానీ శ్రీ, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్, సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజమాణిక్యం, రాణి, జవహర్, జాతీయ పసుపు బోర్డు కార్యాలయ అధికారులు, యంత్రాల లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో పసుపు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కామారెడ్డి పోలీసులకు పతకాల పంట

ఒక స్వర్ణం . . . ఎనిమిది కాంస్య పతకాలతో సత్తాచాటిన క్రీడాకారులు

కామారెడ్డి, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర స్థాయి 5వ పోలీస్ క్రీడలు 2026 వరంగల్‌లో నిర్వహించిన కామారెడ్డి జిల్లా పోలీసులు అద్భుత ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కామారెడ్డి పోలీసుల పతకాల పంట పండింది. బ్యాడ్మింటన్ లో బి.లక్ష్మికి 40 ప్లస్ సింగిల్స్‌లో స్వర్ణం, ఎల్. బాబాగౌడ్, బి.లక్ష్మికి 40 ప్లస్ మిక్స్ డ్ డబుల్స్‌లో కాంస్యం సాధించారు.



ఖోఖోలో?డి. బుజ్జి కాంస్య పతకం, హ్యాండ్‌బాల్ లో వి.ం. రేఖ, జి. శోభ, కె. ప్రియాంక, బి.సవితారాణి, వాసవిలు?కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధులు, కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే క్రీడల్లో అంకితభావంతో రాణించి పతకాలు సాధించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. మహిళా పోలీసుల విజయాలు ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ మరిన్ని పతకాలు సాధించి కామారెడ్డి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఇందూరుకు స్టేడియం తీసుకురావడమే నా లక్ష్యం..

ఖైసర్ అథ్లెటిక్స్ అకాడమీ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇందూరులో స్టేడియం తీసుకురావడమే తన లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఖైసర్ అథ్లెటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో నగరం లోని రాజారాం స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేడియం కోసం ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు. ఇందూరులో స్టేడియం నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని చెప్పారు. గత 10 ఏళ్లుగా నిర్విరామంగా అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కేవలం క్రీడా పోటీలనే కాకుండా పోలీసు, ఆర్మీ ఉద్యోగాలకు శిక్షణను కూడా ఇవ్వడం గర్వించదగ్గ



విషయమన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో తర్ఫీదు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పుష్కలంగా లభిస్తుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే నగరానికి చెందిన హాకీ క్రీడాకారిణి ఎండల సౌందర్య, బాక్సర్లు నికత్ జరీన్, హుస్సాముద్దీన్, పర్వతారోహకురాలు పూర్ణా మలావత్ కు క్రీడా



కోట కింద ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఖైసర్ అకాడమీ ఫౌండర్ ఖైసర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, కరాటే రమేష్, కార్పొరేటర్లు ఎండి అన్వర్ అమర్, సింగ్, మథం పవన్, కో ఆప్షన్ మెంబర్ సురేందర్, ఎంపీజే అబ్దుల్ అజీజ్, అడ్వకేట్ జునేద్,యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

కరువుపై కేంద్రానికి పంపిన నివేదికను బహిర్గతం చేయాలి

సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ?ప్రజలు, కార్మికులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో కరువు చాయలు నెలకొన్నాయని రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితుల నేపథ్యంలో కరువు రాష్ట్రంగా ప్రకటించాలని, కరువు పై కేంద్రానికి పంపిన నివేదికను బహిర్గతం చేయాలని, కరువు పై వేసిన సబ్ కమిటీకి మల్టీ లెవెల్ డిస్ట్రేనరీ కమిటీ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం అఖిలపక్ష పార్టీల రైతు సంఘాల సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. పంట నష్టం కరువు సహాయక చర్యల కోసం ఎంత నిధి అవసరమో వాస్తవ నివేదికలను రూపొందించాలని, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి కేంద్ర ప్రభుత్వం సహాయం కోసం అన్ని రకాల ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టాలని పొట్ట కొచ్చిన వరి పంటను రక్షించేందుకు సాగునీరు అందించాలని కరెంటు కోతలు లేకుండా



సక్రమంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. నష్టపోయిన పంటలకు వరికి ఎకరానికి 30వేలు, పత్తి మిర్చికి 50 వేలు, ఇతర పంటలకు 20వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టులలో నీటి లభ్యతను చేత పత్రం ద్వారా ప్రకటించాలని త్రాగునీటి సమస్యను నివారించేందుకు గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విద్యుత్ కోతలను నివారించేందుకు విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రబీ పంటలు సాగు చేసే పరిస్థితి లేనందున రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని, కౌలు రైతులను గుర్తించి పంట నష్టపరిహారం ఇవ్వాలని, చిన్న సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్మికులకు కౌలు రైతులకు అదనపు పని దినాలు వి బి జి రామ్ జి ద్వారా కల్పించాలని పశువుల మేత సరఫరా చేయాలని కోరారు. కరువు పరిస్థితుల్లో 14 రకాల నిత్యవసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా సరఫరా చేయాలని కరువు వలన పని కోల్పోతున్న అసంఘటితరంగా కార్మికులకు ప్రత్యేక పథకం ద్వారా ఉపాధి కల్పించాలని జిల్లాలో బియ్యం ధరలను పెంచకుండా సూపర్ మార్కెట్ నిర్వాహకులను బియ్యం విక్రయిస్తున్న వ్యాపారులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న జిజిహెచ్ ఆస్పత్రికి 1000 పడకల పెంచాలని కార్మికుల ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ 8200 కోట్ల నిధులను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ ధర్నాలో ఓమయ్య, రఘురాం తదితరులున్నారు.

పోలీస్ క్వార్టర్స్‌లో మహిళా హోంగార్డు దారుణ హత్య



నల్గొండ,బతుకమ్మ:నల్గొండ పట్టణం 1 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్మహిళా హోంగార్డు మెహబూబ్ బీ దారుణ హత్యకు గురయ్యారు. హెడ్ క్వార్టర్ లో విధులునిర్వహిస్తున్న మెహబూబ్ బీ ని భర్త సతీష్ గౌంతు నులిమి హత్య చేసినట్లు ప్రాథమికసమాచారం. ఇద్దరూ కులాంతర వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. భార్యాభర్తల మధ్య తరచూగొడవలు జరిగేవని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులుఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సిఉంది

సెలవుపై ఇంటికొచ్చిన ఆర్మీ జవాన్

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



జగదేవాపూర్, బతుకమ్మ:యాదాద్రి భువనగిరి జిల్లా కొండాపూర్‌కు చెందిన పల్లపు మహేందర్ (26) ఐదేళ్లుగా ఆర్మీలో జవాన్‌గా సేవలందిస్తున్నాడు. దసరా పండుగ కోసం 25 రోజుల క్రితం సెలవుపై స్వగ్రామానికి వచ్చాడు.సోమవారం వ్యక్తిగత పని ముగించుకుని బుల్లెట్‌పై తిరిగి వెళ్తుండగా, సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి చౌరస్తా వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు.మరో బైక్‌పై ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రామలింగం (26) కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా, రామలింగం చికిత్స పొందుతున్నాడు. మహేందర్ మృతితో కొండాపూర్‌లో విషాదం నెలకొంది

యాప్ వేధింపులకు కానిస్టేబుల్ బలి



హైదరాబాద్, బతుకమ్మ : ఆన్ లైన్ రుణ యాప్ నిర్వాహకుల వేధింపులతో కానిసేబులో ఆత్మహత్యకు పాల్పడ్డారు. యాప్ నిర్వాహకుల నుంచి ఎదురైన తీవ్ర వేధింపులు, బెదిరింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హైదరాబాద్ లోని పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటన పోలీసు వర్గాలతో పాటు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కానిస్టేబుల్ శ్రీను నాలుగు నెలల క్రితం అత్యవసర అవసరాల నిమిత్తం ఓ ఆన్ లైన్ యాప్ ద్వారా రూ.40 వేల రుణం తీసుకున్నాడు. అయితే తీసుకున్న రుణాన్ని నిర్ణీత గడువులోగా చెల్లించకపోవడంతో యాప్ నిర్వాహకుల నుంచి వేధింపులు ప్రారంభమైనట్లు తెలిసింది. శ్రీనుకు పదే పదే ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చి రుణం చెల్లించాలంటూ యాప్ నిర్వాహకులు వేధించినట్లు తెలిపారు. అంతటితో ఆగకుండా వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. యాప్ నిర్వాహకుల నుంచి కొనసాగుతున్న వేధింపులు, కుటుంబ పరువు తీస్తామన్న బెదిరింపులతో తీవ్ర ఒత్తిడికి గురైన శ్రీను ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆన్ లైన్ రుణ యాప్ నిర్వాహకులు ఎవరు? బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులు ఎవరు? వారి కార్యకలాపాలు ఎక్కడ నుంచి కొనసాగుతున్నాయి. అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఆలూర్‌లో సర్వసభ్య సమావేశం

గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం.పారిశుధ్యంపై అధికారుల సూచనలు



ఆలూర్, బతుకమ్మ :ఆలూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో స్పెష ల్ ఆఫీసర్ ఏడీఏ విజయలక్ష్మి, ఎంపీడీఓ, లక్ష్మారెడ్డి,త హసీల్దార్ రమేష్ ఆధ్వ ర్యంలో మంగళవారం సర్వ సభ్య సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సరఫరా, జలసిరి కార్యక్రమం, విద్యుత్ వ్యవస్థ నిర్వహణ,పారిశుధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్ర తినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల పెన్షన్ ను రూ.9 వేలకు పెంచాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బీడీ కార్మికులకు నెలకు ఇచ్చే ఈపీఎఫ్ మినిమం పెన్షన్ ను రూ.1000 ఉన్న దానిని నేటి ధరలకు అనుగుణంగా కుటుంబ జీవనానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చే నెలవారి పెన్షన్ ను నెలకు రూ.9000కు పెంచి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్, జిల్లా కార్యదర్శి మామిడాల వెంకన్నలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశం నగరంలోని ఏనుగు ఆర్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలపై ఈనెల 16న నిజామాబాద్ పిఎఫ్ రీజినల్ కమిషనర్ కి మెమొరాండం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాలలో బంద్ ఉన్న శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించి బ్రాంచీలు తెరచి కార్మికులకు పని కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలైన నెలకు 26 రోజులకు పని ఇవ్వాలని, వేయి బీడీలకు సరిపోయే అంత నాణ్యమైన తూనికకాకు ఇవ్వాలని, కంపెనీ చాట్ చేసిన బీడీలను కార్మికులకే వాపస్ ఇవ్వాలని, ఇతర కార్మికులు చేస్తున్న డిమాండ్లను శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని యూనియన్ తీర్మానించింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి కిషన్, క్యాషియర్ లాలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వసంత, ఎండి ఇంతియాజ్, భాగ్య, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి పట్టణాభివృద్ధిపై ఈఎన్ సీతో ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి పట్టణాన్ని మరింత సుందరంగా, ఆధునికంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టాల్సిన అభివృద్ధి, పట్టణ సుందరీకరణ పనులపై పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఈఎన్ సీ సాయప్ప రెడ్డితో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రతిపాదిత పనులపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.

భిక్కనూరు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

బతుకమ్మ భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంలో 60లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. భిక్కనూరు రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలో 60 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కులను అందజేశారు ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల వివాహాల కోసం ఆర్థిక సాయం అందించే సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత ఆర్ఐ నజీముద్దీన్ ఆయా గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు ఉన్నారు.



కూలీలకు విరివిగా ఉపాధి కల్పించాలి






కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : వీబీజీ పథకం కింద విరివిగా పనులు గుర్తిస్తూ, కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి వీబీజీ రాంజీ పథకం అమలు తీరుపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏ.ఈలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో పనులను ఎంపిక చేస్తూ కూలీలకు ఉపాధి కల్పించడం ద్వారా పని దినాల లక్ష్యాన్ని అధిగమించాలని కలెక్టర్ సూచించారు. ఎల్ నినో ప్రభావంతో నెలకొని ఉన్న ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో వీబీజీ రాంజీ కింద పనులను విస్తృత స్థాయిలో గుర్తించడం ద్వారా కూలీలకు తగిన ఉపాధి కల్పించి ఆదుకున్నట్లు అవుతుందని అన్నారు. అంతేకాకుండా వర్షాభావం వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా, జలసిరి కార్యక్రమం కింద నిర్దేశించిన పనులను చేపట్టేందుకు ఇది ఎంతో ఉపయుక్తమైన సమయమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఫాంపాండ్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, సోక్ పిట్లు, బోర్ వెల్ రీచార్జ్ గుంతలు వంటి పనులకు ప్రాధాన్యతనిస్తూ విరివిగా చేపట్టేలా చూడాలన్నారు. మండల ప్రత్యేక అధికారి నేతృత్వంలో అన్ని మండలాలలో తక్షణమే సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఒక్కో గ్రామం వారీగా ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గుర్తించిన పనులను సకాలంలో చేపడుతూ వారంవారం ప్రగతిని సమీక్షించాలని సూచించారు. కూలీల సంఖ్యను గణనీయంగా పెంచినట్లయితే తదనుగుణంగా మెటీరియల్ కంపోనెంట్ కేటాయించబడుతుందని అన్నారు. దీనివల్ల పల్లెలలో ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే పనులు అందుబాటులోకి వస్తాయని??కరువు పరిస్థితులను అధిగమించేందుకు కూడా ఇవి ఉపకరిస్తాయని గుర్తు చేశారు.. కూలీలకు ఉపాధి పనులు కల్పించే విషయంలో అధికారులు??క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని??ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట మెట్ లను నియమించుకుని పనులు పెద్ద ఎత్తున కొనసాగేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ప్రకాష్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్

మెండోరా, బతుకమ్మ : మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, టాయిలెట్లు,తరగతి గదులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిలువ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను గమనించారు. ఎఫ్.ఆర్.ఎస్ యాప్ ద్వారా సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూలో పేర్కొన్న క్యారెట్ కర్రీకి బదులుగా ఆలూ కర్రీ వండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో డైట్ మెనూ రూపొందించిం దని, దానిని పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తే ప్రయోజనం ఏమిటని మందలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాల





పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్ నిరూపయోగ వస్తువులు ఉండడాన్ని గమనించారు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. తాను మరోమారు ఆకస్మిక తనిఖీకి వస్తానని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రహరీ గోడ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. అనంతరం 6వ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను అందించి చిన్నారులను ప్రోత్సహిం చారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీఓ లక్ష్మణ్, ఎం.ఈ.ఓ శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ తదితరులు న్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం...

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా అడుగులు!

ఇందల్వాయి,బతుకమ్మ:మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా, స్వయం ఉపాధి పొందేలా ఇందల్వాయి గ్రామంలో జల జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కుట్టు శిక్షణ కేంద్రం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం, ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి మహిళా కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కుట్టు శిక్షణ ద్వారా మహిళలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు, వారి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి, ట్రైనర్ జోగు కవిత, గ్రామ వివో ఏ. భాగ్య శైలజ, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



సిద్ధ రామేశ్వర నగర్‌లో

33 అడుగుల రోడ్డు ఆక్రమణ

ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసి ఏడేదైనా పట్టించుకోని అధికారులు

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన గ్రామ ప్రజలు

భిక్కనూరు,బతుకమ్మ: భిక్కనూరు మండలం సిద్ధరామేశ్వర నగర్ గ్రామంలో 33 ఫీట్ల రోడ్డును కొంతమంది ఆక్రమించారని మంగళవారం ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ బస్వాపూర్ సిద్ధరావిష్య నగర్ సరిహద్దు రోడ్డు ఆక్రమణకు గురైందని రెవెన్యూ అధికారులు ఏడాది నుండి పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. 227/8 పోచమ్మ టెంపుల్ నుండి జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 వరకు 33 అడుగుల వెడల్పు గల రోడ్డు ఉంది ఆ రోడ్డుకు ఇరువైపులా కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డు పూర్తిగా కుంచించు కు పోయింది.

ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసి 16 నెలలు

ఈ సమస్యపై తాము గత ఏడాది జులై 14 2025న భిక్కనూరు తాహసిల్దార్ గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని గ్రామ ప్రజలు తెలిపారు అయినా ఇప్పటివరకు సర్వే గాని విచారణ గాని ఆక్రమణకు తొలగింపు చర్యలు గాని జరగలేదని గ్రామస్తులు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు 33 ఫీట్ల రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ సిద్ధు, నవీన్ రెడ్డి భూషణం ఉన్నారు.

